**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.08.2018.**

# <u>వ్యక్తిని గాయపరిచిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం.నెం. 232/ 2017 సెక్షన్ 324 ఐ.పి.సి** కేసులో నిందితుడైన శ్రీకాకుళం జిల్లా, చిలకపాలె గ్రామానికి చెందిన దున్నా శంకర్(42)కు ఈ రోజు అనగా ది.09.08.2018న 2వ అడిషినల్ ఛిఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నెల రోజులు జైలు శిక్ష మరియు రూ.500 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో…విజయవాడ, జంకంపూడి కాలనీకి చెందిన చిటిమినేని శివనాగ కుమార్(32), ది.02.04.2017వ తేది రాత్రి 11.15 గంటల సమయంలో పద్మావతి ఘాట్, రైల్వే పంపు హౌస్ ప్రక్కన ముఠాపని చేస్తుండగా అక్కడకు తూర్పుగోదావరి జిల్లా, రాజోలు మండలం, చింతల పల్లికి చెందిన యల్లా రమేష్ అను వ్యక్తి వచ్చి మూత్ర విసర్జన చేస్తుండగా పై నిందితుడు అతనిని భలంగా త్రోయగా అతను క్రింద పడి తలకు రక్త గాయం అవ్వడానికి కారకుడైనాడు.

ఈ క్రమంలో విజయవాడ, జంకంపూడి కాలనీకి చెందిన చిటిమినేని శివనాగ కుమార్(32) ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ కె.నరశింహారావు గారు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేసి నిందితురాలిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన శ్రీకాకుళం జిల్లా, చిలకపాలె గ్రామానికి చెందిన దున్నా శంకర్(42)పై కేసు నిరూపించ బడటంతో, 2వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.09.08.2018న నిందితునకు నెల రోజులు జైలు శిక్ష మరియు రూ.500 జరిమాన విధించడం జరిగింది.

---xx---